

లక్ష్మీ శ్రీనివాస జ్యూయలరీస్, ఐటీ హబ్ ఎదురుగా ఖమ్మం

కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
శనివారం 27, జనవరి 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

### ఖమ్మం ఏఎంసీ ఉన్నత శ్రేణి కార్యదర్శి ప్రవీణ్ రెడ్డికి

# అభినందనల వెల్లువ



**ఖమ్మం వ్యవసాయం, కెరటం న్యూస్**

తెలంగాణ రాష్ట్రంలో రెండో అతిపెద్ద వ్యవసాయ మార్కెట్‌గా కీర్తి గడించి లక్షలాది మంది రైతులకు కల్పతరువుగా విలసిల్లుతున్న ఖమ్మం వ్యవసాయ మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శిగా ప్రవీణ్ రెడ్డి బాధ్యతలు తీసుకున్నారు. కాగా గతంలో ఇదే మార్కెట్‌లో సేవలు అందించి మంచి పేరు తెచ్చుకున్న ప్రవీణ్ రెడ్డికి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని వివిధ మార్కెట్లలోని సిబ్బంది, మార్కెట్ కమిటీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు(టీఎన్జీఓ అనుబంధం) టి.కిరణ్‌కుమార్, ఈ నరేష్‌కుమార్, తదితరులు మార్కెట్ ఉన్నతశ్రేణి కార్యదర్శి ప్రవీణ్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపి, అభినందించారు. వీరితో పాటు ఖమ్మం జిల్లా హెూల్ సేల్ కూరగాయల మార్కెట్ కమిషన్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో ఏ.ఎం.సికి నూతనంగా జాయిన్ అయిన ఉన్నత కార్యదర్శి ప్రవీణ్ రెడ్డికి హెూల్‌సేల్ కమిషన్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో పూల బొకేతో శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా కార్యదర్శికి గణతంత్ర శుభాకాంక్షలు కూడా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు తోట రామారావు సెక్రటరీ గొల్ల అవినాష్ కార్యవర్గ సభ్యులు నల్లగట్ల వెంకటేశ్వర్లు, జక్కుల రామకృష్ణ, రాము, జె లింగయ్య, అచ్చా వెంకన్న, నరసింహారావు, కే. వెంకన్న రిటైల్ సంఘం ప్రెసిడెంట్ ఎం.డి ఫజల్, సెక్రెటరీ కె. అంజయ్య. తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని శాలువాలు, బొకేలతో ఘనంగా ఆహ్వానించారు.







### వీరబాబుకు అండగా నిలిచిన

## అగ్రి ఎంప్లాయీస్

# యూనియన్

**ఖమ్మం వ్యవసాయం, కెరటం న్యూస్**

తమ సంస్థ తరపున సభ్యులుగా ఉన్న వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటూ వారి కష్టసుఖాల్లో తోడుగా ఉంటూ అందరి మన్ననలు అందుకుంటున్న అగ్రి ఎంప్లాయీస్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా కమిటీ ఇప్పటికే పలువురు బాధితులకు అండగా నిలిచిన విషయం తెలిసిందే. కాగా తాజాగా రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హాస్పిటల్‌లో చికిత్స పొంది కోలుకుంటున్న వీరబాబు అనే సభ్యునికి అగ్రి ఎంప్లాయీస్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా కమిటీ అండగా నిలిచింది. గత నెల రోజుల క్రితం బైక్ యాక్సిడెంట్ లో గాయాల పాలైనటువంటి ప్రతిభ బయోటెక్ సేల్స్ ఆఫీసర్ వీరబాబుని కలవడం జరిగింది. యాక్సిడెంట్ అయిన వారం రోజులు వీరబాబు కోమలో ఉండడం వలన అయినా ప్రమాదం జరిగిన తరువాత యూనియన్ బాధ్యులు కలవలేకపోయారు. అయినా ఆ సందర్భంలో న్యూరో స్పెషలిస్ట్ కిమ్స్ హాస్పిటల్ డాక్టర్ గట్టినేని సురేష్ ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని వీరబాబును క్రిటికల్ సిచువేషన్ నుంచి నార్మల్ సిచువేషన్ కు వచ్చే వరకు డాక్టర్ సురేష్ వెన్నంటే ఉండి కాపాడం జరిగింది. దీనికి మన అందరి తరపున ఆర్థోపెడిక్ డాక్టర్ అనిల్ కుమార్‌కి, న్యూరో సర్జన్ సురేష్‌కి యూనియన్ తరపున ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంలో వీరబాబు తో మాట్లాడుతూ యూనియన్ తరపున ఏదైనా సహాయం కావాలా అండగా ఉంటామని అడిగి వీరబాబుకు ప్రతిభ బయోటెక్ కంపెనీ యాజమాన్యం మొత్తం హాస్పిటల్ ఖర్చులు భరించేలా యూనియన్ జిల్లా అధ్యక్షులు గుజ్జ అనిల్ కమిటీ సభ్యులతో చర్చించి ప్రత్యేకంగా చొరవ తీసుకుని వీరబాబుకు ఆర్దిక సాయం చేయించారు. దీనికి మన అగ్రి ఎంప్లాయిస్ అసోసియేషన్ తరపున ప్రతిభ బయోటెక్ మేనేజర్ శ్రీరామ్ రెడ్డికి, యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రెసిడెంట్ అనిల్ డివిఎస్ శర్మ, పోటు శ్రీధర్, ధరావత్ సుధాకర్, నీరుమళ్ళ ఉపేందర్, కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది, వీరబాబు త్వరగా కోలుకోవాలనిజరిగింది. వీరబాబుకు అండగా నిలిచిన అగ్రి ఎంప్లాయీస్ యూనియన్‌ను పలువురు అభినందించారు.